


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శనివారం 17 మే 2025

పేజీలు - 10


ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే

# చర్యలు తప్పవు

## ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిర్యాదుతో ఉపాధి అవకతవకలపై దృష్టి



వేంపల్లె, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే అలాంటి సిబ్బంది, అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి పనుల్లో అవినీతి జరుగుతున్నదని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇటీవల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో సమీపంలో జరుగు తున్న ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తనిఖీ చేశారు. అలాగే కూలీలతో పనులు, సౌకర్యాలు, బిల్లులు చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన పంటలను సాగు చేసిన నిమ్మ, చీనీ పంటలను కూడ పరిశీలించి రైతుల ద్వారా బిల్లులు చెల్లింపులు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలు డికెటి భూములను సాగు చేసుకొంటుంటే అలాంటి వారికి పట్టాలు ఇస్తామని జిల్లా కలెక్టర్ చెప్పడం ..మిగతా 2పేజీలో

## మా పార్టీ అధ్యక్షునితో మేము కలవడం నేరమా

వార్త 4పేజీలో

# బదిలీలు.. షురూ!



- ప్రభుత్వ జీఓ విడుదల.. మొదలైన ప్రక్రియ
- జూన్ 2 వరకు బదిలీలపై నిషేధం సడలింపు
- ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి మార్పు తప్పనిసరి
- ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యం
- మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

### ఇదీ నియమావళి..

అన్ని బదిలీలు సంబంధిత విభాగాల విధానాలు, నియామకాలను అనుసరించి నిర్వహిస్తారు. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్ల లోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్ లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లను మాత్రమే యూనిట్ గా పరిగణిస్తారు. ప్రతి శాఖలో బదిలీల కోసం అంత ర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థ నలు పరిశీలించి.. ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిప తులే పూర్తి బాధ్యులు. పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత వారిదే. మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తారు.

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏళ్ళ తరబడి ఉద్యోగుల బదిలీలపై కొనసాగుతున్న నిషేదాన్ని ప్రభుత్వం జూన్ 2వరకు సడలించింది. ఈలోగా ఉద్యోగుల బదిలీలు పూర్తికావాలి. జూన్ 2వ తేదీ నాటికి బదిలీ పొందిన ఉద్యోగులు కొత్త స్థానాల్లో కొలువుదీరాలి. ఇందుకోసం ప్రభుత్వం కొన్ని నియమాల్ని నిర్దేశించింది. ముఖ్యంగా ఐదేళ్ళ పాటు ఒకే స్థానంలో ఉద్యోగం చేస్తున్నవారందర్నీ బదిలీ చేయాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో శుక్రవారం నుంచి బదిలీ ప్రక్రియ ప్రారంభమైంది.

రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈనెల 16 నుంచి జూన్ 2 వరకు బదిలీలపై నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీలు, పోస్టింగ్లకు సంబంధించి మార్గద ర్శకాలు జారీచేసింది. జూన్ 3 నుంచి బదిలీ లపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పియూష్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెలాఖరుకు ఒకేచోట. ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా అభ్యర్థనపై బదిలీకి అర్హులు. అలాగే 2026 మే 31 లోపు రిటైర్ అయ్యే వారికి బదిలీ ఉండదు. వారిని విజ్ఞప్తిపై లేదా పరిపాలన కారణాలతో బదిలీ మిగతా 2పేజీలో

## మహానాడు సందడి!

నియోజకవర్గాల్లో ...

# మినీ మహానాడు

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పండుగలా ఈనెల 27 నుండి మూడు రోజులపాటు నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ముందు 19, 20, 21 తేదీలలో పది నియోజకవర్గాల్లో మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లో ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం చివరి రోజు 29న ..మిగతా 2పేజీలో


మహానాడు పనులు ...

# పరిశీలించిన...

### ఎమ్మెల్యే పుత్తా చైతన్య, జిల్లా అధ్యక్షుడు వాసు

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప జిల్లా పబ్బాపురం వద్ద జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా ..మిగతా 2పేజీలో



# బదిలీలు షురూ

(మొదటి పేజీ తరువాయి)

చేయొచ్చు. దీంతో శుక్రవారం నుంచే బదిలీ ప్రక్రియ ప్రారంభమైంది. బదిలీ కోసం ఒక ప్రాంతంలో అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్ని పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం, గ్రామంగా పరిగణిస్తారు. అంతేగానీ కార్యాల యం, సంస్థను పరిగణనలోకి తీసుకోరు. బదిలీల్లో దృష్టి సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. మానసిక వైకల్యమున్న పిల్లలు ఉన్న ఉద్యోగులు.. సంబంధిత వైద్య సదుపాయాలున్న ప్రాంతానికి బదిలీ ఆడిగితే ప్రాధాన్యమిస్తారు. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకుపైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఉద్యోగి, భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. అదేవిధంగా కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహి ళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి..**

పదోన్నతిపై ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు. ఒకవేళ ఇతర ప్రాంతాల్లో పదోన్నతి పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు. దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మిన హాయిస్తారు. వాళ్లే బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్న చోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే.. వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండేచోట్ల నియమించేలా చూడాలి.

**ఉద్యోగ సంఘాల నేతలకు 9ఏళ్లు అవకాశం..**

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించి రాష్ట్ర జిల్లా, డివిజన్/మండల స్థాయిలో ఆఫీస్ బేరర్లకు మూడు టెర్మ్ లు పూర్తయ్యేవరకు కానీ, ఒకే ప్రాంతంలో 9 ఏళ్లు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్వో డీకి పంపాలి. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీకి పంపాలి.

**ఇదీ నియమావళి..**

అన్ని బదిలీలు సంబంధిత విభాగాల విధానాలు, నియామకాలను అనుసరించి నిర్వహిస్తారు. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్ల లోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్ లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లను మాత్రమే యూనిట్ గా పరిగణిస్తారు. ప్రతి శాఖలో బదిలీల కోసం అంత ర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థ నలు పరిశీలించి.. ఉన్నతాధికారికి తగిన సిపార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిప తులే పూర్తి బాధ్యులు. పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత వారిదే. మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తారు.

## నియోజకవర్గాల్లో మినీ మహానాడు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాకు దగ్గర లో ఉన్న నెల్లూరు, ఒంగోలు జిల్లాలు కలుపుకొని అధిక సంఖ్యలో ప్రజలు బహిరంగ సభకు హాజరయ్యే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. 27, 28న ప్రతినిధుల సమావేశం జరుగుతుందని, 22 వేల మంది ప్రతినిధులు హాజరు అయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో జరిగిన మహానాడు కన్నా చరిత్రలో నిలిచిపోయేలా కడపలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఆరు కమిటీలు పనులు చేస్తున్నాయని చెప్పారు. మహానాడు జయప్రదం చేయాలని ఆయన టిడిపి శ్రేణుల కు పిలుపునిచ్చారు. తప్పు చేసిన వారు ఏనాటికైనా తప్పించు పోలేరని, మేయర్ పదవి 14 రోజుల తర్వాత అయినా పోవడం ఖాయమని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి, బాలిశెట్టి హరిప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు పనులు పరిశీలించిన.. ఎమ్మెల్యే పుత్తా చైతన్య, జిల్లా అధ్యక్షుడు వాసు

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణ చైతన్య రెడ్డి కలిసి పరిశీలించారు. ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించగా, ఆయా ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, కార్యక్రమం గౌరవంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచనలు ఇచ్చారు. మహానాడును ప్రజల ఆకాంక్షలకు, పార్టీ కార్యకర్తల ఉత్సాహానికి తగిన విధంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఏర్పాటును సమగ్రంగా పర్యవేక్షిస్తున్నాము. పార్టీలో ప్రతి కార్యకర్తకు గౌరవం ఉంటుంది, ప్రజల ఆకాంక్షలకు ముఖ్యమైన ప్రాధాన్యత ఇస్తాం అని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కాగా, 125 ఎకరాల సువిశాలమైన సభా ప్రాంగణం, 300 ఎకరాలకు పైగా పార్కింగ్ ప్రదేశాలు సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా సభా ప్రాంగణంలో విద్యుత్ సమస్య లేకుండా చూసేందుకు విద్యుత్ అధికారులతో చర్చించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు వెంటనే వేగవంతం చేసి పనులు పూర్తి అయ్యేలా చూడాలని పుత్తా చైతన్య రెడ్డి కోరారు.

## ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. దీంతో అక్కడ పని చేస్తున్న ఉపాధి మహిళా కూలీ తాను డికెటి భూమిని సాగు చేసుకొంటున్నానని అయితే ఇంకా పట్టా ఇవ్వలేదని చెప్పడంతో వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీఓకు పిలిచి మహిళా కూలీకి పట్టాను ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కూలీలకు మంచి నీటి సౌకర్యం కూడ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో జాగ్రత్తలు తీసుకొని పనులు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధి పనుల్లో అవినీతికీ పాల్పడిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జాబ్ కార్డులు ఉన్న వారందరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి కింద వంద శాతం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని కాబట్టి రైతులు ఉద్యానవన పంటలను సాగు చేసుకోవాలని కోరారు. కూలీలు డబ్బులను వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు యూనిఫారం, మధ్యాహ్నం భోజనం పథకాలను అమలు



చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యత గల విద్యను కూడ అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, ఎంపిడిఓ కుళాయమ్మ, ఉపాధి ఎపిఓ పార్వతి, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

### ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్



వేముల, మేజర్‌న్యూస్: వాహన దారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వేముల మండలం ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంకాలం వేముల మండలంలోని స్థానిక కడప పులివెందుల ప్రధాన రహదారి భూమయ్యగారి పల్లి క్రాస్ ఆర్చ్ వద్ద వేముల ఎస్.ఐ పి.ప్రవీణ్ కుమార్ తన సిబ్బంది తో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మోటార్ వాహన చట్టలను అతిక్రమించి వహనాలు నడపరాదు అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించలని తెలిపారు. వాహనాలకు సంబంధిత పత్రాలను మరియు డ్రైవింగ్ లైసెన్సులను తనిఖీ చేసి రూల్స్ కు విరుద్ధంగా ఉన్నటువంటి వాహనాలకు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహన చోదకులకి చలానాలను విధించారు, మైనర్లకు వాహనాలను తల్లి దండ్రులు ఇవ్వవద్దని, చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని, అలాంటి వాటినీ సమర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు తప్పని సరిగా వాహనాలలో ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్.ఐ తో పాటు సంబంధిత పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కిలాడీ లేడీ ముఠా అరెస్టు బంగారు ఆభరణాలు రికవరీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కిలాడీ లేడీ ముఠాను అరెస్టు చేసి వారి నుండి బంగారు ఆభరణాలు రికవరీ చేశైమని ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్సైరాఘవేంద్రా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన టూ టౌన్ పోలీసు స్టేషను లో ఈ విషయమై మాట్లాడుతూ ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ భావన, 2 టౌన్ సిఐ సదాశివయ్య ఆదేశాల మేరకు, తనకు రాబడిన సమాచారం మేరకు టూ టౌన్ పోలీసు స్టేషను లో నమోదైన కేసులో ప్రొద్దుటూరు టౌన్ ఎర్రగుంట్ల బైపాస్ రోడ్ లోని వాసవి సర్కిల్ వద్ద కడప టౌన్ తారకరామ నగర్ కు చెందిన చిన్నగాళ్ళ అలియాస్ కమ్మవారు పల్లి రామాంజనమ్మ, పోలా నాగవేణి, యర్రగుంట్ల టౌన్ వేంపల్లె రోడ్డు కి చెందిన మన్నూరు లక్షుమ్మ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 4 సాదా బంగారు ఉంగరాలు బరువు సుమారు 20 గ్రాములు విలువ సుమారు 1,90,000 వారి వద్ద నుండి రికవరి చేసి అదుపులోకి తీసుకున్నామని వివరించారు. ఈ కేసు చేదన మరియు రికవరీలో విశేష కృషి చేసిన కానిస్టేబుళ్లు గురుశేఖర్, రవీంద్ర నాయక్‌లను సిఐ అభినందించారన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణ పై ప్రజలకు అవగాహన




**కడప టౌన్, మేజర్ న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని మోచంపేట నందున్న రవీంద్ర నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.కె.నాగరాజు అధ్యక్షతన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ దోమల నివారణ చర్యలు గురించి డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ఆరోగ్యశాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా ఏఏ చర్యలు తీసుకొని డెంగ్యూను నివారించాలి అనే విషయంపై సమావేశం నందు సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించి బ్యానర్లు, ప్లే కార్డులు, పోస్టర్లు ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి మనోరమ , మున్సిపల్ కార్పొరేషన్ ఆదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, కడప డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ విజయ భాస్కర్, కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ సయ్యద్ బాషా ఎపిడిమాలజిస్ట్ ఎస్. ఖాజామొయిద్దీన్, డెమో భారతి, రవీంద్ర నగర్ యు.పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ అనిత శ్రీ, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ జి.వెంకట్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026కు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా అగ్నిమాపక అధికారి

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ వారి సూచనలతో, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వారి ఆదేశాల మేరకు సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026 కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 సంవత్సరానికి సంబంధించిన ఈ పురస్కారం కోసం ఆన్‌లైన్‌లో పోర్టల్ ద్వారా 30.09.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విపత్తు నిర్వహణ రంగంలో అద్భుతమైన సేవలందించిన వారికి, ఇన్స్టిట్యూషన్స్‌కు "సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కారం"ను అందజేస్తోందని తెలిపారు. అభ్యర్థులు, ఇన్స్టిట్యూషన్స్ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ సేవలకు గుర్తింపును పొందేందుకు నిర్ణీత సమయంలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## సువాసిని పూజ శుభప్రదం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: సువాసిని పూజ శుభప్రదమని శ్రీశక్తి పీఠం పీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి పూజ్య మాతా రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. శుక్రవారం స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్స్యకా పరమేశ్వరిదేవి దేవస్థానం (అమ్మవారిశాలలో) సిద్దేశ్వరానంద భారతి స్వామీజీ ఆశీస్సులతో శ్రీ శక్తిపీఠం పీఠాధీశ్వరి మంత్ర మహేశ్వరి పూజ్య మాత రమ్యానంద భారతి స్వామిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి దేవి మహోత్సవాలలో భాగంగా మొదటి రోజు మాతాజీ ఆధ్వర్యంలో 102 మంది ఆర్యవైశ్య సువాసినులచే సువాసినీ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ సువాసిని పూజ ఫలితంగా కుటుంబంలో ఐశ్వర్యం, ఆరోగ్యం, అఖండ సౌభాగ్యం లభిస్తాయని రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. అదే విధంగా సాయంత్రం వారాహీ అమ్మవారి గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమ ఏర్పాట్లను ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామమోహన్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, ట్రెజరర్ మిట్టా శంకర్ బాబు, మరియు కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## వెటర్నరీ కాలేజీలో ముగిసిన వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుల పర్యటన



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గోపవరం పంచాయతీలో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్యకళాశాలలో శుక్రవారం వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (వీ.సి.ఐ) పరిశీలకులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సాహత్పుర్తే ఈ నెల 14 నుండి 16 వరకు మూడు రోజులు సాధరణ తనిఖీలు నిర్వహించారు. వారు కాలేజీలోని వివిధ విభాగాలతో పాటు పశు చికిత్సాలయం, పశు గణక్షేత్ర సముదాయాలు, విద్యార్థుల వసతి గృహాలు మరియు క్రీడావిభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా భోధన, భోధనేతర సిబ్బందితో మరియు విద్యార్థిని, విద్యార్థులతో సమావేశమై వారియొక్క అభిప్రాయాలను స్వీకరించారు. ఈ పర్యటనలో శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ డాక్టర్ వి. చెంగల్వ రాయలు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ

### ప్రజల సహకారంతో డెంగ్యూ నివారణ
### తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.లక్ష్మీప్రియా



వేంపల్లె, మేజర్‌న్యూస్: డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.లక్ష్మీ ప్రియా వెల్లడించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు డెంగ్యూ వ్యాధి నివారణకు ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ ని ఓడించండి, పరిశీలించండి, శుభ్రం చేయండి.. మూతలు పెట్టండి అనే అంశాలపై ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేశారు. అనంతరం డా.లక్ష్మీప్రియా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమ తెరలు వాడాలన్నారు. రానున్న వర్షకాల నైపధ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, డ్రైడే పాటించాలని కోరారు. నీటి కుంటల్లో గంబుజీయా చేపలు వేయించుకోవాలని, ఆకస్మిక జ్వరం విపరీతమైన కండరాలు, కీళ్లు, కళ్ల నొప్పులు, వాంతులు డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పరిక్షలు చేయించు కోవాలన్నారు. పరిసరాల పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిసా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫక్రుద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## సాంప్రదాయంగా శ్రీగంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక న్యాక్ బిల్డింగ్ సమీపంలోని వైఎస్ చిన్న కొండారెడ్డి రజక కాలనీలో నూతనగా నిర్మించిన శ్రీగంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు రామ్కుమార్ శర్మ ఆధ్వర్యంలో గణపతి, గోపూజ, యాగశాల ప్రవేశం, స్వస్తివాచనం, పంచగవ్యం తదితర పూజాది కార్యక్రమాలతోపాటు సాయంత్రం శ్రీదేవి లలితా పారాయణం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట తదితర హోమాలు నిర్వహించారు. ఆలయంలో గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్టతోపాటు ధ్వజ శిఖర, కలశ, శ్రీపోతులయ్య ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## ప్రజలు చెత్త నుండి సంపద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి - డి.ఎల్.పి.ఓ తిమ్మక్క





దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మలమడుగు డివిజ్ పి ఓ తిమ్మక్కపరిశీ లించారు. శుక్రవారం దువ్వూరు మండల ములోని సంజీవ రెడ్డిపల్లె గ్రామ పంచాయితీలో జరుగుతున్న డైలీ శానిటేషన్, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పని తీరును డిఎల్పిఓ తిమ్మక్క పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు, సలహాలను సూచించారు. ప్రజలు ఇంటిలో పొడి చెత్త తడి చెత్త వేరు చేసి మీ ఇంటి దగ్గరికి వచ్చే సిబ్బందికి అందజేయాలని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ఎంపీడీవో హరికృష్ణ యాదవ్, పంచాయతీ కార్యదర్శి సత్యవాణి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీలపై రాజకీయ పెత్తనం వద్దు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: మధ్యాహ్నం భోజనం వంట ఏజెన్సీలుగా చేస్తున్న వారిని రాజకీయ ఒత్తిడితో అకారణంగా తొలగించడం జరిగింది. తొలగించిన వారిని వెంటనే విధులలోనికి తీసుకోవాలని జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో డి టి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎర్రగుంట్ల నగర పంచాయతీలోని రాజీవనంకు చెందిన ఎస్.కమల్ భాష మరియు ఎస్.హాజీవలి నీ ఏమీ కారణం లేకుండా తొలగించడం జరిగిందనీ వారు కోర్టులో పిటిషన్ వేయగా కోర్టు వారు ఏ కారణం చేత తొలగించారు. విచారించి తిరిగి వారిని విధులలోకి చేర్చుకోవాలని ఉత్తర్వులు ఇచ్చినా కూడా ఎర్రగుంట్ల మండల విద్యాశాఖ అధికారి కోర్టు ఉత్తర్వులను కూడా లెక్క చేయడం లేదు అందులో భాగంగా జమ్మలమడుగు ఆర్డీవోకి వినతి పత్రం అందించి మాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్.చాంద్ బాషా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, జమ్మలమడుగు ఏఐటీయుసి నాయకులు ఇస్మాయిల్, దండు రవి పాల్గొన్నారు.

## లింగాల మండల వ్యాప్తంగా గ్రామ సభలు



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలు శుక్రవారం కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించారు. లింగాల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఏపీఓ గంగరాజు మాట్లాడుతూ ఈ గ్రామ సభలో ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న రైతులు, ఐదు ఎకరాల లోబడి సన్న చిన్న కారు రైతులకు 25 రకాల పండ్ల తోటలు పెంచుకునేందుకు అవకాశం కల్పించింది. మామిడి, చీనీ, నిమ్మ, జామ, సపోటా, నేరేడు, సీతాఫలం, రేగు, కొబ్బరి, దానిమ్మ, అంజీర, అవకాడ, చింత, డ్రాగన్ ఫ్రూట్, మొదలగున్న మొక్కలు, నాటుకోవచ్చని ఆయన అన్నారు.అలాగే పూల మొక్కలు, మల్లె పూలు, రోజా పూల మొక్కలు, మొదలగున్న మొక్కలు కూడా నాటుకోవచ్చని అన్నారు. ఐదు ఎకరాల పైబడిన రైతులకు హార్టికల్చర్ లో ఈ వెసులుబాటు కల్పించునుంది. ఆసక్తి ఉన్న ప్రతి రైతు వారి వారి సచివాలయాల్లో వీహెచ్ఏలను, లేదా ఫీల్డ్ అసిస్టెంట్లు కానీ సంప్రదించి నమోదు చేసుకోవాలని అధికారులు వివరించారు. అలాగే తోటలలో చుట్టూ బౌటర్ క్రాప్ లాగా కొబ్బరి, టేకు, వెదురు, మొక్కలు నాటుకోవచ్చని ఏపీఓ గంగరాజు తెలిపారు. అలాగే మొక్కలు నాటుకునేందుకు గుంతలకు, మొక్కలు నాటేందుకు, మొక్కలు తెచ్చుకునేందుకు, ఎరువులకు పురుగు మందులకు బిల్లులు ఇస్తామని అన్నారు. మొక్కల సంరక్షణ కొరకు ప్రతినెల మొక్కలను బట్టి బిల్లులు చెల్లిస్తామన్నారు. అలాగే నీటి తడులకు సేద్యం చేయుటకు బిల్లులు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గంగరాజు, వీహెచ్ఏ పవన్ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్రాముడు, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి



వేముల మేజర్‌న్యూస్: దివ్యాంగులకు వివాహంతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా వారికి పౌర సరఫరాల శాఖ 35 కిలోల రేషన్ కార్డులు మంజూరు చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు చాగలేటి భాస్కర్ శుక్రవారం ఉదయం వేముల లో మాట్లాడుతూ కోరారు. వయసుతో సంబంధం లేకుండా ఒంటరి దివ్యాంగుల కూడా అంత్యోదయ సింగల్ రేషన్ కార్డ్ ఇవ్వాలన్నారు . ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దివ్యాంగులకు ఈ రకమైన అవకాశం ప్రత్యేకంగా కంప్యూటర్లో కల్పించాలన్నారు ఈ విషయంపై ప్రభు త్వం ఆలోచన చేసి వెంటనే ప్రత్యేక ఆదేశాలు చేయాలన్నారు.

# మా పార్టీ అధ్యక్షునితో మేము కలవడం నేరమా




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలవడం నేరమా అని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన సందర్భముగా శుక్రవారం మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రఘురామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు లేకుండా మాచునూరు చంద్రకు ఇండిపెండెంట్గా గెలిచే సత్తా ఉందా అని ఎద్దేవా చేశారు. నేను అనేక పర్యాయములు ఎమ్మెల్యే గాను, సమితి ప్రెసిడెంట్ గాను గెలిచిన నేను రాజకీయం మాత్రమే చేశాను కానీ రాజకీయ వ్యాపారం చేయలేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుతో గెలిచిన మా కౌన్సిలర్లను పిలిచి పార్టీ మార్దామని చైర్మన్ అడిగారని ఆ విషయం కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యేకు తెలియజేశారు. వెంటనే మీ ఉద్దేశం చెప్పండి అని కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రశ్నించగా మేము వైసీపీ పార్టీలోనే ఉంటామని పార్టీ మారడం మాకు ఇష్టం లేదని ఒకసారి జగన్మోహన్ రెడ్డిని కలిసి పార్టీలోనే ఉంటామని చెప్పడానికి అవకాశం కల్పించాలని కౌన్సిలర్లు కోరగా అందుకే వాళ్లను జగన్మోహన్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లానని నా వ్యక్తిగతంగా ఎవరిని నేను పిలవలేదని కౌన్సిలర్లు తీసుకెళ్లమంటేనే జగన్మోహన్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లానని రఘురాం రెడ్డి తెలిపారు చైర్మన్ ను మా కౌన్సిలర్లు పిలిచినా రాలేదని అన్నారు.ఏలాంటి పరిస్థితిలో చంద్ర ఛైర్మన్ అయ్యారో తెలుసుకోవాలన్నారు.చైర్మన్ కావాలని ముగ్గురు వ్యక్తులు నా దగ్గరికి వస్తే ఇద్దరికీ చైర్మన్లుగా ఒకరిని మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని నిర్ణయించుకున్నానని కాగా ఒకరు కౌన్సిలర్‌గా ఓడిపోయారన్నారు. ఒకరు కౌన్సిలర్‌గా ఓడిపోవడంతో ఇంకెవరూ లేరని చంద్రాను చైర్మన్ ఎంపిక చేశామన్నారు. ఆనాడు మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 12 వైసీపీకి 11 జనసేన 1 స్థానం వచ్చిందని జనసేన పార్టీ వారు గైరాజరవుడంతో ఎమ్మెల్యే ఎంపీ ఓట్లతో కలిపి చైర్మన్ చేసుకోగలిగామని అన్నారు. ఎంతో కష్టపడి చైర్మన్ స్థానాన్ని వైసీపీ దక్కించుకుందన్నారు. ఛైర్మెన్ చంద్ర నన్ను చూడక,నేను చంద్రను చూడక సంవత్సరం రోజులైందన్నారు. టిడిపి అవిశ్వాస తీర్మానం పెడుతుందని మా కౌన్సిలర్లు నాతో చెప్పారు. చైర్మన్ చంద్ర కౌన్సిలర్లను అవినాష్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లారని ఎవరు కూడా పార్టీ విడిచి వెళ్ళొద్దని అవినాష్ రెడ్డి చెప్పారని, తర్వాత నేను కూడా చెప్పానని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్లకు జగన్మోహన్ రెడ్డి నేనున్నాను మీకు అనే భరోసా కల్పించారని అన్నారు.మేము ఏ తప్పు చేయలేదని పార్టీని వీడలేదని మా అధినేత జగన్ దగ్గరికి పెళ్ళామే తప్ప ఇతర పార్టీ అధ్యక్షులు దగ్గరికి వెళ్లలేదని కౌన్సిలర్లు తెలిపారు. రఘురాంరెడ్డి నన్ను జగన్మోహన్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్లకపోవడం వలన నేను పార్టీకి రాజీనామా చేశాను అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే అన్నారు. జగన్మోహన్ రెడ్డిని కలవాలని ఉద్దేశ్యం చంద్రకు ఉంటే ఎప్పుడో కలిసేవాడని అన్నారు.చైర్మన్ నా కౌన్సిలర్లు అనడం హాస్యాస్పదమని పార్టీ గుర్తు పై గెలిచిన వారు ఆ పార్టీకి విధేయులుగా ఉంటారన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు షరీఫ్, పిల్లి నాగయ్య,రమణ,మూలే భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ వేలం పాటకు పట్టిన వాయిదాల గ్రహణం వీడేనా

### నేడుఐదోసారి జరగనున్న వేలంపాట

**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించి నేడు నిర్వహించబోయే వేలం పాటల్లో అయినా ముద్దనూరు బస్టాండ్ వేలం పాటకు పట్టిన వాయిదాల గ్రహణం వీడేనా అన్న విధంగా కొనసాగుతూ ఉండడం జరుగుతోంది. నేడు నిర్వహించబోయే వేలంపాటతో, ముద్దనూరు బస్టాండుక్కు నిర్వహించే వేలంపాట ఇది ఐదవ సారి. నాలుగు సార్లు వాయిదా అనంతరం, ఈ ఐదవసారైనా బస్టాండ్ వేలంపాటకు పట్టిన వాయిదాల గ్రహణం వీడేనా అన్నట్లు వేలంపాట వ్యవహారం కనిపిస్తోంది. సాధారణంగా ఏడాదికి ఒకసారి గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్, జంతువుల శాల, తదితర వాటికి వేలం పాటలను నిర్వహించడం జరుగుతుంది. ఆయా సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన వేలం పాటల్లో, ఎవరైతే ఎక్కువ వేలం పాట పాడతారో వారికే వారు పాడిన ఆయా బస్టాండు, జంతువదశాల, తదితర వాటికి ఫీజులను వసూలు చేసుకునే హక్కును గ్రామపంచాయతీ అధికారులు ఇస్తారు. ఈ క్రమంలో భాగంగా 2025 -26 సంవత్సరానికి నిర్వహించిన బస్టాండ్ వేలంపాట ఇప్పటికి నాలుగు సార్లు వాయిదా పడి నేడు ఐదవ సారి వేలంపాట జరగనుంది. గత సంవత్సరంతో పోల్చుకుంటే, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయన్న భావాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో వేలంపాటలు నిర్వహించినప్పుడు, వేలంపాట దారుల మధ్య పోటాపోటీగా వేలంపాట సాగేది. అయితే ప్రస్తుతం అలాంటి పరిస్థితులు కనిపించని కారణంగా, వాయిదాల మీద వాయిదాలు పడుతూ రావడం జరుగుతున్న విషయం తెలిసిందే. వేలం పాటల్లో పాల్గొనేందుకు ఎవరు ముందుకు రాక, గ్రామపంచాయతీ నిర్ణయించిన డిపాజిట్ ను కట్టని కారణంగా, ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాట వాయిదాలు పడుతూరావడం జరిగింది. ఈ పరిస్థితుల్లో నేడు ముద్దనూరు బస్టాండ్ వేలంపాట ఐదవసారి జరగనుంది. బస్టాండ్ వేలంపాటతో పాటు జంతువదశాలకూ నేడు వేలం వేలంపాట జరగనుంది. జంతువధ శాల వేలంపాటకు సంబంధించి, గతంలో నిర్వహించిన వేలం పాటను గ్రామపంచాయతీ అధికారులు రద్దుచేసి, తిరిగి రెండవసారి ఈ జంతువు దశాలకు వేలం పాటను నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే అప్పుడు కేవలం ఒకే ఒక్కరు డిపాజిట్ కట్టిన కారణంగా వాయిదా పడిన విషయం విధితమే. ప్రస్తుతం నేడు అటు జంతువాదశాలకు, ఇటు బస్టాండుక్కు వేలంపాటలను నిర్వహించడం జరుగుతుంది. ఈ ఐదవ సారి జరిగే వేలం పాటల్లో అయినా బస్టాండ్ వేలం పాటకు పట్టిన వాయిదాల గ్రహణం వీడేనా అన్న అభిప్రాయాలు వ్యక్తమవడం జరుగుతోంది.

## పండ్ల తోటలపెంపకం రైతులు సద్వినియోగం చేసుకొండి : ఎంపిడిఓ



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన శుక్రవారం కలసపాడు గ్రామ సచివాలయ ములో గ్రామ సభ నిర్వహించి హార్టికల్చర్ లో భాగంగా 22 రకాల పండ్ల తోటల పెంపకానికి చిన్న, సన్నకారు రైతులను గురించి గ్రామ సభ నిర్వహించి అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఉపాధి హామీ పథకము ద్వారా సుమారు 22 రకాల పండ్ల తోటలను పూర్తి ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది, మామిడి, చీని, సన్న నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోట, కొబ్బరి, నేరేడు, చింత, సీతాఫలం, దానిమ్మ, అంజూర, డ్రాగన్ ఫ్రూట్, జాఫ్రా, అవకాడో, సిల్వర్ ఓక్, పనస, ఆయిల్ ఫామ్, కోకో, రబ్బర్ ప్లాంటేషన్, ఆపిల్ బేర్ మరియు జీడి మామిడి రకాల మొక్కలను అందజేయడము జరుగుతుందని కావున కలసపాడు మండలములో ఉన్న ఆసక్తి గల చిన్న, సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో మహబూబ్. బీ తెలిపారుఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డీ మురారి, ఏపీవో శివ శంకర్ రెడ్డి వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని శుక్రవారం పులివెందులలోని ఆయన నివాసంలో కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్సీ నూతనంగా డిసిసిబి చైర్మన్ పదవి చేపట్టిన మంచూరి సూర్యనారాయణ రెడ్డికి శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ఎర్రగుంట్ల రూరల్ మేజర్‌న్యూస్ :**

ఎర్రగుంట్ల మండల పరిధిలోని హనుమనుగుత్తి గ్రామానికి చెందిన ఇందుకూరు అరుణ్ కుమార్ అనే వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు శుక్రవారం తెలిపారు. గురువారం అరుణ్ కుమార్ పొద్దుటూరు నుంచి హనుమానగుత్తికి వస్తుండగా పోట్లదుర్తి పెన్నానది పై ఆటో, బైక్ ఢీకున్నాయి. ఈ ప్రమాదంలో గాయాలైన అరుణ్ కుమార్ ను ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# మేయర్ తప్పు చేశాడు..డిస్ క్వాలిఫై అయ్యాడు

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి

**కడప రూరల్ - మేజర్‌న్యూస్ :** కుటుంబ సభ్యులు కాంట్రాక్టులు చేయకూడదు. అయితే కడప మేయర్ సురేష్ బాబు తప్పు చేశాడు, డిస్ క్వాలిఫై అయ్యాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాస రెడ్డి(వాసు) తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. గత 15 ఏళ్ళ నుంచి తానా అంటే తందానా అంటూ ఇష్టం వచ్చి నట్టు దోచుకున్నారు. ఒకరు 10 ఏళ్ల నుంచి ఎమ్మెల్యే. మరొకరు త్వరలో కాబోయే మేయర్.. వీరు గత కొన్నేళ్ల నుంచి కడపను దోచుకుతిన్నారు. గత నాలుగేళ్లలో స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదంతో చాలా తప్పుడు పనులు చేశారు. స్టాండింగ్ కౌన్సిల్ ఆమోదంతో చేసిన పనులను ఆర్టీఏలో తెప్పించుకుని సిట్ విచారణ వేయమని సీఎం చంద్రబాబును కోరాం. అవి నీతిలో బాధ్యులైన కార్పొరేటర్లు కానీ, అధికారులు కానీ కమిషనర్లను కూడా వదిలే ప్రసక్తే లేదు. గాలి జనార్దన్ రెడ్డికి జైలుకు వెళ్లాడు , రేపో మాపో 13 కేసుల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డి కూడా జైలుకు వెళ్లొచ్చేమో..కోర్టులో ఎటువంటి ములాజలు వుండవు. సురేష్ బాబు అధికారులపై కమిషనర్ పై సాకులు చెప్పి తప్పించుకోవాలని చూస్తున్నాడు. ఈ విషయంపైనే కోర్టుకి వెళ్ళాడు. కోర్టే తేలుస్తుంది. కోర్టు ఎలాంటి “స్టే” ఇవ్వలేదు, 14 రోజుల తరువాత జీవో ఖచ్చితంగా అమలవుతుంది. అవినీతి, అరాచకాలకు పాల్ప డి దొంగలుగా దొరికారు, మాపై నిందలు వేయడం సరికాదు. గత ప్రభు త్వంలో మూడు రాజధానులు జీవో మార్చినప్పుడు, మన రాష్ట్రంలో జిహెచ్‌ఎంసి యాక్ట్ 1955 ఎందుకు మార్చలేదు. తప్పు చేశాడు, దొరికా డని ప్రజలకు అందరికీ తెలుసని శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## చక్రస్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

### సతీ సమేతంగా హంస వాహనంపై చెన్నకేశవడు

### వెల్లాలలో వైభవంగా వసంతోత్సవం - రాత్రి ధ్వజఅవరోహణం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గత ఎనిమిది రోజులుగా వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి శుక్రవారం తొమ్మిదవరోజు చక్రస్నానం వసంతోత్సవం ధ్వజ అవరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి హంస వాహనంపై శ్రీ సంజీవరాయస్వామి ఉత్సవ మూర్తులఉత్సవంవేడుకగా జరిగింది అర్చకులు భక్తులపై వసంతాలు చల్లుతూ వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అనంతరం స్వామివారి వాహన సేవ దేవస్థానం పరివారం భక్తులు వెంటరాగా తప్పెట్లు మేళ తాళాలు మహిళలభజన సంకీర్తనల మధ్య వెల్లాల క్షేత్రం సమీపంలోని కుందూ నది వద్దకు వైభవంగా సాగింది సుదర్శన చక్రాన్ని స్వామి అమ్మవార్ల ఉత్సవిగ్రహాలను నదీ జలాలతో అభిషేకించారు సుదర్శన చక్రాన్ని నదిలో అభిషేకించిన తర్వాత ఆ జలాలను అర్చకులు భక్తులపై చల్లారు బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికంగా అంకురార్పణ ధ్వజారోహణం రోజు తొమ్మిది పాళికలలో నవధాన్యాలను చల్లారు బ్రహ్మోత్సవాలు ముగిసేసమయానికిపాళికలలో వేసిన నవధాన్యాల మొక్కలు ఏపుగా పెరిగాయి నవధాన్యాల మొలకలను స్వామివారి ప్రసాదంగా భక్తులకు పంచిపెట్టారుఈ ఏడు పాడి పంటలతో రైతులు ఆయురారోగ్యాలతో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అర్చకులు వివరించారు రాత్రి 7 గంటల సమయంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదుట బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజున ధ్వజస్తంభం వద్ద ఎగరవేసిన గరుడ పతాకాన్ని అవరోహణ చేశారు బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ ఆధ్వర్యంలో వెల్లాల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి ఈ బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆలయ మాజీ చైర్మన్ సుంకుగారి రామ సుబ్బారెడ్డి నరసింహారెడ్డి సూర్యనారాయణ రెడ్డి యన్నం కిషోర్ కుమార్ రెడ్డి భూపాల్ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వరం అలుగుకై 31న చలో సంగమేశ్వరం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: పట్టణంలోని పాత బస్టాండ్ కూడలి నందు కరపత్రల ఆవిష్కరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పిలుపు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మే నెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... ఏపీ అంటే అమరావతి పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని, మైదుకూరులో మూతపడిన దాణా పరిశ్రమతో పాటు విజయ పాల డైరీనీ మళ్లీ తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని , చెన్నూరు చక్కెర పరిశ్రమతో పాటు ప్రొద్దుటూరు పాల కేంద్రాన్ని తిరిగి యధావిధిగా కొనసాగించాలని, కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగునీరు సాగునీటికే పరిమితం చేయాలని కృష్ణానది యాజమాన్య కర్నూల్ లో ఏర్పాటు చేయాలని ,యువత భవిష్యత్తుకు విద్యాలయాలు పరిశ్రమలు అమరావతి ఫ్రీడంతో సీమ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, హంద్రీ నీవా తెలుగు గంగా గాలేరు నగరి వెలుగొండ ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తికి చర్యలు చేపట్టాలని, 1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేపట్టాలని ,ఉండ్రేవుల తుంగభద్రా జవు సమాంతర కాలువ వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రాయలసీమలోని ప్రధాన కార్యాలను తరలింపును తక్షణమే నిలబదల చేయాలని, శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు లంజపుల్ మరమ్మతులుతో పాటు కూడిక నివారణ శ్రీశైలం రిజర్వాయర్ జీవిత కాలం పెంచడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కై మే నెల 31న సంగమేశ్వరం దగ్గర జరగబోయే భారీ బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు, మేధావులు, రైతులు, కార్మికులు తోపాటు సాధారణ ప్రజానీకం పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునివ్వడం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసభల్లో కేవలం మాటలకే పరిమితం అవుతూ సమయాన్ని వృధా చేస్తున్నారని ఇప్పటికే కరువు సీమగా ఉన్న రాయల సీమలో రైతాంగం కొట్టుమిట్టాడుతుందని రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా రైతు సంఘాల సమన్వయ సమా ఖ్య అధ్యక్షులు చాగం రెడ్డి వీరనారాయణరెడ్డి, బహుజన సమాజ్ పార్టీ మాజీ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు మర్రి ప్రకాశం, కూలీలు కార్మికులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీతో సహకార బ్యాంకు చైర్మన్ మర్యాదపూర్వక కలయిక



పులివెందుల మేజర్ న్యూస్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డిని పులివెందులలోని వారి నివాసం నందు శుక్రవారం కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్గా ఇటీవల నియమితలైన్ బి సూర్యనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని డిసిసి చైర్మన్ దుశాల్వతో సత్కరించి అభినందనలు తెలిపారు.త్వరలో కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్గా బాధ్యతలు స్వీకరించబోతున్న బి. సూర్యనారాయణ రెడ్డిని రామ్ గోపాల్ రెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలుపుతూ పలు విషయాలను వారితో చర్చించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

# బ్రాహ్మణలకు అవకాశం కల్పించండి



వేంపల్లె, మేజర్ న్యూస్ : రాజకీయంగా బ్రాహ్మణులు ఎదగడానికి ప్రస్తుత రాజకీయాలలో పార్టీ అండ చాలా అవసరమని అందువల్ల బ్రాహ్మణులకు తెలుదేశం పార్టీ అవకాశం ఇచ్చి వారికీ రాజకీయ జీవితం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, కార్యదర్శి నారా లోకేష్ కోరుతున్నట్లు బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు సూగురు రఘునాథరావు, పి వి ఎస్ వి. ప్రసాదరావులు ఒక ప్రకటన లో కోరారు. గత ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణులు మెజారిటీ సంఖ్య లో తెలుగు దేశం పార్టీకి మద్దతుగా నిలిచారని, వోటింగ్లో ఎక్కువ శాతం తెలుగుదేశం కు అనుకూలంగా ఓటు వేశారని తెలిపారు. చాలామంది బ్రాహ్మణులు 1983 నుండి పార్టీ లో వుంటూ మద్దతుగా వున్నారని తెలిపారు. మే నెల ఆఖరు నాటికీ పార్టీ పదవులు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ప్రకటించినందున ఈ విడతలో బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని కోరారు. అటు పార్టీ లో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పదవుల లో మరియు నామినేటెడ్ పదవులు లో అవకాశం ఇవ్వాలని కోరారు. రాజకీయ ల పట్ల బ్రాహ్మణలకు ఆసక్తి వున్నా, ఆర్థిక స్థితి లేక ఎంతో మంది ముందుకు రాలేక పోతున్నారని, అటువంటి వారికీ, పార్టీ కి విధేయత వున్నవారికి అవకాశాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కడప పర్యటన లో ఈ మేరకు వినతి పత్రం కూడా ఇచ్చామని వారు పేర్కొన్నారు.

# ఉపాధి హామీ పథకంతో రైతులు పండ్లతో సాగు చేసుకోవాలి

## -ఏవో చంద్రశేఖర్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఉపాధి హామీ ద్వారా రైతులు పండ్లతో సాగు చేసుకుంటే మంచి లాభాలు లభిస్తాయని ఏవో చంద్రశేఖర్ రెడ్డితెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వంప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభా భవనంలో పంచాయతీ సెక్రటరీలకు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వము హార్టికల్చర్ హబ్ చేయాలన్న ఉద్దేశంతో ఈనెల16, 23 తేదీల్లో ఉపాధి ఉద్యాన శాఖ వారి సమన్వయంతో గ్రామ సభలు నిర్వహించి 25 రకాల పంటలు పండ్ల తోటలు వేసుకునే రైతుల వివరాలు సేకరించడంతోపాటు వారికి నేల స్వభావము ఉద్యాన పంటలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఏపీఓ పద్మారావు మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి సన్న చిన్న కారు రైతులకు పండ్ల తోటల పెంపకం పై ఆసక్తి ఉంటే వారికి మొక్కలు,పొలం చదును చేయుటకు, గుంతలకు, సస్య రక్షణ, ఎరువులు మొదలగు వాటికి ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జ్ఞాన సుందరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

## ఎస్.పి.కె.ఎం. ఐ.ఐ.హెచ్.టి., ఓఎస్డీ ఎస్.గిరిధర్ రావు

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ఎస్.పి.కె.ఎం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 2025–2026 విద్యా సంవత్సరానికి హ్యాండ్లూమ్ టెక్స్టైల్ టెక్నాలజీలో 1వ సంవత్సరం (3) సంవత్సరాల డిప్లొమా కోర్సు డైరెక్ట్ 2వ సంవత్సరం (లాటరల్ ఎంట్రీ)లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరడం జరుగు తోందని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరి యల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నా లజీ, వెంకటగిరి ఓ.ఎస్.డి., ఎస్.గిరి ధర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటగిరిలోని ఎస్ పికెఎం ఇండియన్ ఇని స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 53 సీట్లకు, తమిళనాడులోని సేలం నందు 12 సీట్లకు, కర్నాటకలోని గడగ్ నందు 4 సీట్లకు 3 సంవత్సరముల హ్యాం డ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజి డిప్లొమ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడు చున్నవని అన్నారు.

అర్హతలు:.. విద్యార్హతలు : 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను. వయస్సు : జూలై నెల 1వ తేది నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి 23 సంవత్సరములు మధ్య ఉండవలెను. షె.కు/ షె.తె. వారికి 25 సంవత్సరముల వరకు. లేటరల్ ఎంట్రీ : మూడు సంవత్సరాల డి.హెచ్.టి.టి కోర్సు నందు, ఇంటర్మీడియట్ ఎంపీసి, ఇంటర్మీడి యట్ ఒకేషనల్ (టెక్స్టైల్స్), ఐటీఐ కోర్సులందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా డిహెచ్ టిటి రెండవ సంవత్సరము నందు ప్రవేశముల కొరకై దరఖా స్తులు ఆహ్వానించబడుచున్నవి. దరఖా స్తులు ప్రవేశాలు – ప్రతి సంవత్సరం మే/ జూన్లో ఇతర వివరాలు దరఖాస్తు పొందు టకు వెబ్సైట్ చూడగలరు. ఉచిత శిక్షణ: అప్పరెల్ గార్మెంట్ మేకింగ్ టెక్నాలజి. ఆఖరు తేదీ 01–06–2025. ఇతర వివరాల కోసం ఫొన్ నెం. 08625–295 003, సెల్ నెం. 9399936872, 9866169908, సంప్రదించ గలరని తెలిపారు.

# పేడ నీళ్లు విషయంలో గొడవ పడి వ్యక్తి మృతి

## నలుగురిపై కేసు నమోదు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: పేడ నీళ్లు చల్లుకునే విషయంలో గొడవపడి గుడం చెరువు రాజ చౌడప్ప (30) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు జమ్మలమడుగు సిఐ లింగప్ప పేర్కొన్నారు. జమ్మలమడుగు పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు మండలం పి.బొమ్మేపల్లిగ్రామం నందు బొగ్గు గురు లక్ష్మి భర్త మల్లికార్జున మరియు గూడెం చెరువు పెద్ద చౌడప్ప ఇద్దరికీ ఇంటి ముందర పేడ నీళ్లు చల్లుకునే విషయంలో గతంలో గొడవ పడినట్లు ఆవిషయంలో వారు కేసులు పెట్టుకుని మరలా అదే విషయమై 10.5.2025వ తేదీన మధ్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో పేడ నీళ్లు చల్లుకునే విషయంలో గొడవ పడి ముందు జరిగిన విషయం మనసులో పెట్టుకుని బొగ్గు మల్లికార్జున, బొగ్గు శివ కృష్ణ బొగ్గు మునేష్, బొగ్గు నాగేంద్ర, బొగ్గు నడిపి సుబ్బరాయుడు, బొగ్గు నాగంజి ఏ నాగాంజనేయులు, బొగ్గు నడిపి సుబ్బరాయుడు, బొగ్గు గురులక్ష్మి లు అందరూ కలిసి కట్టెలు, రాళ్ళు తీసుకుని కొట్టగా గూడెం చెరువు రాజ చౌడప్ప , గూడెం చెరువు పెద్ద చౌడప్ప, గూడెం చెరువు రమణమ్మ ,గూడెం చెరువు సోమశేఖర్, గూడెం చెరువు చౌడమ్మ ,గూడెం చెరువు సుహాసిని , గూడెంచెరువు రామ చౌడయ్య అనువారికి రక్తగాయాలుఅయ్యాయన్నారు.అందులో గూడెం చెరువు రాజ చౌడప్ప వయసు 30 సంవత్సరాలు అతనికి బలమైన రక్త



గాయం కాగా అతనిని మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరుకు, ప్రొద్దుటూరు నుంచి కర్నూలు, కర్నూలు నుంచి హైదరాబాదు కు తీసుకొని పోతుండగా మార్గ మధ్యంలో కొలుకోలేక చనిపోయినట్లు తెలిపారు. గూడెం చెరువు సోమశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసా మన్నారు. బొగ్గు మల్లికార్జున, బొగ్గు శివకృష్ణ, బొగ్గు మునేశ్వరుడు, బొగ్గు నాగేంద్ర లను అరెస్టు చేసి రిమాండ్ పంపించామన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ అవగాహన సమావేశం



యర్రగుంట్ల మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిలమ కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్ రెడ్డి సంయుక్తంగా శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రాణంతకమైనదని, వాటి లక్షణాలు తీవ్ర జ్వరం, తలనొప్పి అధికంగా ఉండటం, కండ రాలు, కీళ్ళనొప్పులు అధికంగా ఉండటం, డెంగ్యూ జ్వరానికి ప్రత్యేక చికత్స ఏమీ లేదని,రక్తకణాలు ప్లేటిలెట్స్ ఎక్కించుకోవాలని తెలిపారు. డెంగ్యూ జ్వరం టైగర్ దోమ కాటు వలన వ్యాపిస్తుందని, ఈదోమ మంచినీటిలో వృద్ధిచెందుతుందని, డ్రై డే ఫ్రైడే ప్రతి ఒక్కరు తప్పకుండ పాటించి, నీటి నిల్వలు వారంకంటే ఎక్కువ రోజులు నిలువ ఉంచుకో కూడదని, ఇంటి పరిసరాలలో వాడిన పడేసిన టెంకాయలు టైర్లు, సీసాలు, ప్లాస్టిక్ టీ కప్పులు, కుండ పెంకులు లేకుండా చూసు కోవాల ని తెలిపారు. దోమతెరలు అలవాటు చేసుకోవాలని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ నాగమునిరెడ్డి, డెంగీ నివారణ ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు,ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమారి, ఆషా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ర్యాలీ

### ప్రతి శుక్రవారం డ్రైడే పాటించండి.. డాక్టర్ వినయ్‌కుమార్



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్. మండలంలోని నంది మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవ మే 16న పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించా రు. డెంగీ జ్వరం డెంగీ వైరస్ ద్వారా సోకే ఒక అంటు వ్యాధి లాంటిదని, డెంగీ జ్వరం వచ్చిన వ్యక్తిలో అధిక జ్వరం, తలనొప్పి, వాం తులు, కండరాల కీళ్ల నొప్పులు, దద్దుర్లు వస్తా యని, ఈ లక్షణాలు సాధారణంగా సం క్ర మణ తర్వాత మూడు నుండి 14 రోజుల తర్వాత కనిపిస్తాయని, ఆరోగ్యం మెరుగు పడటానికి రెండు నుండి వారం రోజుల సమయం పడుతుంది అని తెలిపారు. డెంగీ జ్వరం ఈడీస్ ఈజిప్టై అనే దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఇది మంచి నీటిలో ఎక్కువగా పెరుగుతుందని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి డ్రమ్ములు, తొట్లు, బానలు, కుండలు టైర్లు, కూలర్స్ శు భ్రం చేసి అర బెట్టిన తరువాత వాడడం వల్ల దోమను గు డ్డు, లార్వా దశలోనే చంపవచ్చుని తెలి పారు. కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, ఎంపీ హెచ్. ఓ.రామప్రతాప్ పిహెచ్ ఎన్. మార్గ రేట్, సూపర్‌వైజర్ వెంకటసుబ్బమ్మ, ఏఎన్ ఎమ్. అంజన, ఫార్మాసిస్ట్ నీరజ, స్టాఫ్ నర్స్ రుతూ, హెల్త్‌అసిస్టెంట్ సుబ్బయ్య, సుబ్బ రామయ్య, ల్యాబ్‌టెక్నీషి రేష్మా పాల్గొన్నారు.

# వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: వైకాపా,టిడిపి కూటమి దొందూ దొందే అని,రాష్ట్రానికి రాహు కేతువులుగా దాపురించాయని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతి నిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. జమ్మలమడుగు లో శుక్ర వారం మీడియా సమావేశం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్ర బాబు కైలాసం చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి పెనం మీదనుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు.వైకాపా రాష్ట్రాన్ని అప్పుల,అరాచక, ఆటవిక, మద్య, జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా చేసిందన్నారు. కూటమి పాలన అంతకంటే అధ్వా న్నంగా తయారైందన్నారు. మండలానికి నాల్గు మద్యం షాపులు, నలభై బెల్టు షాపులు అన్నట్లు మద్యం పాలసీ తయారయిందని, పాఠశాలల్లో కూడా డ్రగ్స్, గంజాయి ప్రవేశించా యన్నారు. కూటమి ప్రభుత్వం అంత కంటే ఎక్కువగా అప్పులు చేస్తోంది. ప్రజలపై 15485 రూపాయల కోట్ల అదనపు భారం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో మోపింది. నిరుద్యోగ భృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీ భవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి అమలు కాలేదు. రాష్ట్ర ప్రగతి కాంగ్రెస్ తోనే సాధ్యం అని తులసి రెడ్డి అన్నారు. ఈ మీడియా సమావేశంలో జమ్మలమడుగు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త సింగం శివమోహన్ రెడ్డి. గత ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జమ్మల మడుగు అసెంబ్లీ అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి, గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు అసెంబ్లీ అభ్యర్థి పూల నజీర్, జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జమ్మలమడుగు పట్టణ అధ్యక్షుడు రాజేష్, పెద్ద ముడియం మండల శాఖ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, మర్రి ప్రకాశం,అమర్ నాథ్ రెడ్డి,రాజు, రమణ, వినయ్ పాల్గొన్నారు.

# మత్స్యకార సహకార సంఘం గౌరవ అధ్యక్షులుగా బోలా నారాయణ



బద్వేల్ టౌన్ మేజర్ న్యూస్ స్థాని క బద్వేల్ పట్టణంలో శుక్రవారం బద్వేలు మత్స్య సహకార సంఘం, ఎన్నికల్లో గౌరవా ధ్య క్షులుగా బోలా నారాయణ ఎన్నుకున్నట్లు ఆయనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెసిడెంట్‌గా కందుకూరి చిన్న చెన్నయ్య, వైస్ ప్రెసిడెంట్ గా రొయ్యల్లకృష్ణ, సెక్రటరీగా నాగేటి రవి, డైరెక్టర్లుగా కణేకంటి శ్రీనివాసులు, గగ్గర శీను, బోలా కుమార్, జింక పెంచలయ్య, బోయిన రాముడు, బోయిన సుబ్బయ్య. వారిని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. ఇందుకు సహక రిం చిన తోటి మత్స్య కారుకులకు ధన్యవా దాలు తెలిపారు..

# బీట్ ది హీట్ కార్యక్రమము విజయవంతం చేయండి

### పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు

స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమములో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశముల ప్రకారం "వేడిని ఎదుర్కోవడం (బీట్ ది హీట్) "కార్యక్రమములో భాగంగా తేది. 17.05.2025 న ఉదయము 10.00 గం.లకు భాకరాపురం సందలి అర్బన్ హెల్త్ సెంటర్ నందు ప్రతిజ్ఞ, మొక్కలు నాటు కార్యక్రమము, మానవ హారము,మాస్ స్వీపింగ్, మునిసిపల్ చైర్‌పర్సన్ డా వి. వర ప్రసాద్‌చే నిర్వహించబడును.తదుపరి అవగాహనా కార్యక్రమము లో భాగంగా ర్యాలీ నిర్వహించబడును. సదరు కార్యక్రమము నందు పురప్రముఖులు పుర ప్రజలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయవలసిన దిగా కోరడమైనదని పురపాలక కమిషనర్ రాముడు పిలుపునిచ్చారు.

# యర్రగుంట్లలో జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీ



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: మండలం కేంద్రమైన యర్రగుంట్ల పట్టణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగీ దినోత్సవము పురస్కరించు కొని ర్యాలీ నిర్వహించారు. కమలాపురం సబ్ యూనిట్ మలేరియా అధికారి లక్ష్మయ్య మాట్లాడుతు డెంగీ జ్వరం, డెంగీ వైరస్ ద్వారా సోకే ఒక అంటువ్యాధి లాంటిదని, జ్వరం వచ్చిన వ్యక్తిలో అధిక జ్వరం, తల నొప్పి, వాంతులు, కండరాల, కీళ్ల నొప్పులు, దద్దుర్లు వస్తాయని, ఈ లక్షణాలు సాధారణం గా సంక్రమణ తర్వాత మూడు నుండి 14 రోజుల తర్వాత కనిపిస్తాయ న్నారు. ఆరోగ్యం మెరుగు పడటానికి రెండు నుండి వారం రోజుల సమయం పడుతుంది అని తెలి పారు. డెంగీ జ్వరం ఈడీస్ ఈజిప్టై అనే దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఇది మంచి నీటిలో ఎక్కువగా పెరుగుతుందని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి డ్రమ్ములు, తొట్లు, బానలు, కుండలు టైర్లు, కూలర్స్ శు భ్రం చేసి అర బెట్టిన తరువాత వాడడం వల్ల దోమను గుడ్డు, లార్వా దశ లోనే చంప వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపవైజర్ ఓబులేసు, ఎఎన్ఎం, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి

### 280 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చొరవతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం

### మూడు నెలల తర్వాత మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ

### ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేషపణి





ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించడానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ప్రత్యేక చొరవతో ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారని మున్సిపల్ కమిష నర్ శేషపణి శుక్రవారం తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ కింద ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న పేద మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని గత నెల ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిం చామ న్నారు. ఈ శిక్షణ కేంద్రాలు కడప రోడ్డులోని ఓ ప్రత్యేక గదిలో ముద్ద నూరు రోడ్డులోని పాత మున్సిపాలిటీ భవనం నందు రెండు చోట్ల మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ రెండు చోట్ల 280 మంది మహిళలు శిక్షణ కార్యక్రమం పొందుతున్నా రన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణతో పాటు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తన దేవగుడి సుబ్బరామిరెడ్డి ట్రస్టు ద్వారా శిక్షణకు వస్తున్న మహిళలకు స్నాక్స్, మజ్జిగ, తాగునీరు ఉచితంగా అందిస్తున్నారని తెలియజేశారు. ఈ శిక్షణలో 80వ శాతం హాజరు కలిగి ఉంటే శిక్షణ అనంతరం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్ ను శిక్షణ పొందిన మహిళలకు అందజేస్తామన్నారు. ప్రస్తుతం రెండు చోట్ల శిక్షణ ఉదయం సాయంత్రం జరుగుతుం దన్నారు. ఈ కుట్టు శిక్షణ సంబంధించి బిసి కార్పొరేషన్ ద్వారా కుట్టు మిషన్లు కూడా వచ్చాయ న్నారు. వాటిని ప్రస్తుతం టెక్నీషియన్స్ ఫిట్టింగ్ చేస్తున్నారని తెలియ జేశారు. ఈ శిక్షణ పొందిన మహిళలకు ఇంటి లోనే కూర్చొని ఉపాధి పొందవచ్చు అన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం


## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ : ఖాజామొద్దీన్



తొండూరు మేజర్ న్యూస్ పులివెందుల సబ్ యూనిట్ పరిధిలోని తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బోడె వారిపల్లె, మల్లెల గ్రామాలలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ అరిఫుల్లా ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్:ఖాజా మొద్దీన్ ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, నివారణ చర్యలు ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన శుభ్రత, పరిశుభ్రత పాటించడంలో భాగంగా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై వివరిం చారు. ఫ్రైడే-డ్రైడే గురించి అవగాహన కల్పించి ఫ్రైడే-డ్రైడే ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియ జేయడమైనది. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మలయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సి. హెచ్.ఓ. విజయ, సూపర్ వైజర్ శేశికళ, ఆరోగ్య కార్యకర్తలు షహనాజ్ బేగం, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు గంగాదేవి, వీరజ్యోతి పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవ అవగాహన ర్యాలీ

## డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి, డాక్టర్ హేమలత



దువ్వూరు, మేజర్ న్యూస్ : ప్రజలు డెంగ్యూ వ్యాధి బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికషిత, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత లు పేర్కొన్నారు. శుక్రవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మూడు రోడ్ల కూడాలి వరకు జాతీయ డెంగ్యూ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించడమైనది. ప్రభుత్వ వైద్యాధికారులు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజీప్ట్ దోమవల్ల వచ్చును.ప్రజలు ఈ డెంగ్యూ భారిన పడకుండా ఆరోగ్యాంగా ఉండాలి అనేది మన ప్రభుత్వం వారి సిద్ధాంతాము కనుక మే 16వ తేదీన డెంగ్యూడేగా ప్రకటించడం జరిగింది. కనుక ప్రతీ సచివాలయం కేంద్రములో ఆరోగ్య సిబ్బంది డెంగ్యూ జ్వరము ఎలా వస్తుంది, ప్రజలు డెంగ్యూ భారినపడి ఎలా ఇబ్బంది పడుచున్నారు డెంగ్యూ జ్వరం రాకుండా ఎలా నీవరించాలి అని ప్రజలకు అవగాహన కల్పించడము జరిగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు క్రింద కనపరచిన జాగ్రత్తలు పాటించాలి అని కొన్ని నినాదసలు చేస్తూ ర్యాలీ నిర్వహించడసము జరిగింది. మన ఇళ్ల లోని నీటితోట్టెలు పరిశుభ్రంగా ఉంచుకోండి నీటి తోట్టెలలోని నీటిలో లార్వ పుట్టకుండా నీవరించండి ఇప్పటి లార్వా ం రేపటి దోమ దోమ కుట్టకూడదు, చిన్న ప్రాణాలుపెనుప్రమాదం, దోమకాటు పెను ముప్పు, మన ఆరోగ్యం మన చేతులలో ఉంది. నెట్ కట్టు ఎదోమ ఫట్టు, రాత్రి వేపాకు పొగ దోమలకు సెగ, ఇంటి చుట్టూ మురుగు నీరు అంటువ్యాధులతో ఎందుకీ పోరు, ఆరోగ్య శాఖ పంతం దోమలు అంతం, అపరిశుభ్రత నివారిద్దాం అంటువ్యాధులు నిరోదిద్దాం, పరిసరాలు పరిశుభ్రం రోగాలకు బహుదూరం, దోమ కుట్టకుండా ఉండేందుకు పొడవుగా ఉండే బట్టలు ధరించాలి. ఇంటి చుట్టూ నీరు నిలవకుండ చూడండి. పాత టైర్ల లోపల, రుబ్బురోళ్లు లోపల, మరియు ఇతర పనికిరాని వస్తువులలో నీరు నిలవకుండ చూడాలి. చిన్న జాగ్రత్త ం పెద్ద రక్షణ, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలి అని తెలియ చేయడమైంది. ఈ కార్యక్రమములో అప్తాలామిక్ ఆఫీసర్ చంద్రమౌళి హెల్త్ సూపర్వైజర్లు సువర్ణ, వీరాంజనేయులు, శివ గంగరాజు ల్యాబ్ టెక్నాసిన్ బయన్న ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

## వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గం దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్



పులివెందుల మేజర్ న్యూస్

దివ్యాంగులకు వివాహంతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా వారికి పౌర సరఫరాల శాఖ 35 కిలోల రేషన్ కార్డులు మంజూర చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు చాగలేటి భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా తెలియజేస్తూ వయసుతో సంబం ధం లేకుండా ఒంటరి దివ్యాంగుల కూడా అంత్యోదయ సింగల్ రేషన్ కార్డ్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో దివ్యాంగులకు ఈ రకమైన అవకాశం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే ప్రత్యేక ఆదేశాలు చేయాలని కోరుతున్నామని తెలిపారు.

# సింధూర్ తిరంగా యాత్రలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ చెర్మెన్ షేక్ హస్సన్ భాషా



పులివెందుల మేజర్ న్యూస్ ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయవాడ లోని ఎమ్. జి. రోడ్డు నందు గల మున్సిపల్ స్టేడియం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ చెర్మెన్ షేక్. హస్సన్ భాషా మరియు స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి. ధర్షిత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలను చిన్నారులను తమ సంస్కృత నాట్యం తో అక్కట్టుకున్నారు. మరియు దేశం మొత్తం భారత సైన్యనికి తోడుగా ఉంటుందని దేశ భక్తి పాటల, ఆటలతో ప్రదర్శించడం జరిగింది. అనంతరం హజ్ కమిటీ పెద్దలు మాట్లాడుతూ దేశ సైనికులకు దేశం ఎప్పుడు తోడుగా ఉంటుంది అలాగే భారత దేశం కోసం మేము కూడా అనగా మైనార్టీలము కూడా ఎల్లపుడు తోడుగా ఉంటాం జై హిందూస్తాన్, జై జై హిందూస్తాన్ అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు సయ్యద్. మోహిబ్, ఫజుల్ రహమాన్, షేక్. సమద్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026 కు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ వారి సూచనలతో, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వారి ఆదేశాల మేరకు సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కార్-2026 కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2026 సంవత్సరానికి సంబంధించిన ఈ పురస్కారం కోసం ఆన్లైన్లో పోర్టల్ ద్వారా 30.09.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విపత్తు నిర్వహణ రంగంలో అద్భుతమైన సేవలందించిన వారికి, ఇన్స్టిట్యూషన్స్ కు "సుభాష్ చంద్రబోస్ ఆప్దద ప్రబంధన్ పురస్కారం"ను అందజేస్తోందని తెలిపారు. అభ్యర్థులు, ఇన్స్టిట్యూషన్స్ వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ సేవలకు గుర్తింపును పొందేందుకు నిర్ణీత సమయంలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# గ్రేడ్ 3గా మారిన జమ్మలమడుగు మున్సిపాలిటీ

## మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: శాసన సభ్యులు సి ఆదినారాయణ రెడ్డి మరియు జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి చొరవతో జీవో. ఎం. నో. 84 తేది 14.05.2025. 55 వేల 743 మంది జనాభాతో నగర పంచాయతీ నుండి గ్రేడ్-3 మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగింది. జమ్మలమడుగు పట్టణంలో నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీ గ్రేడ్-3 గా మార్చాలని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి గత అనుభవంతో తోడ్పాడుతో పలుమార్లు మున్సిపల్ మంత్రి కి విన్నవించి గ్రేడ్-3 మున్సిపాలిటీగా చేయడానికి వారు కృషి చేయడంతో జమ్మలమడుగు నగర పంచాయతీ నుండి గ్రేడ్-3 గా మార్చుడం జరిగింది. ఈ చర్య వల్ల నగర పంచాయతీ నుంచి జమ్మలమడుగు మున్సిపాలిటీగా ప్రకటించడం జరుగుతుంది. గ్రేడ్-3 గా మార్చుడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు ఎక్కువగా వచ్చి పట్టణం బాగా అభివృద్ధి దిశగా పయనిస్తుంది. గ్రేడ్-3 గా మార్చుడం వల్ల ప్రజలకు ఎటువంటి పనుల భారం ఉండదు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న జమ్మలమడుగును నగర పంచాయతీగా మార్చుడంలో కూడా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వల్లనే అయింది. గ్రేడ్-3 గా గత ప్రభుత్వంలోనే మారాల్సి ఉండగా అప్పటి ప్రభుత్వం ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగానే అభివృద్ధి జరగలేదు. రాబోయే రోజుల్లో పట్టణ ప్రజల సహకారంతో గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2 గా మారితే మున్సిపల్ సిబ్బంది పెరగడం, అభివృద్ధి సేవలు పెరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి నీ,చేర్ పర్సన్ ను మరియు మున్సిపల్ సిబ్బందిని కలిసి అభినందించారు.

# కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన



పులివెందుల మేజర్ న్యూస్ కిశోర వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో కెవెలమవారిపల్లి లోని అంగన్వాడి సెంటర్ నందు వార్డు సచివాలయ మహిళా పోలీస్ పర్వీన్ బేగం, అంగన్వాడి టీచర్లు మాధవి, రామాంజులమ్మ కిశోర బాలిక లకు కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కౌమార దశలో రక్తహీనత వలన బలహీన పడతారని తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోకపోతే గుండెకు సంబంధించిన వ్యాధులకు గురిఅవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు కిశోర బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యత విద్యను అందించండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వేంపల్లె, మేజర్ న్యూస్: ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చదివే గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాయ పంచాయతీలో ఉన్న ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ట్రిపుల్ ఐటీలోని ఆయా పరిసర ప్రాంతాలను కూడ పరిశీలించారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి జిల్లా కలెక్టర్ సందర్శించడంతో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పూలబూకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తాతో కలిసి ఆయా శాఖల అధికారులతో అడ్మినిస్ట్రేషన్ పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం అయ్యారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చదివిన పూర్వ విద్యార్థులు ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి డైరెక్టర్ తెచ్చారు. అలాగే చిత్తూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా కూడ పని చేస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీ ప్రారంభంలో ఒక్కోక ట్రిపుల్ ఐటీకి 2వేల సీట్లు ఉండేవని ప్రస్తుతం 1000 సీట్లుకు కుదించడం జరిగిందని చెప్పారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. పదోతరగతిలో ప్రతిభ కలిగిన గ్రామీణ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో చోటు కల్పిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి డైరెక్టర్ తెచ్చారు. ఇతర దేశాల్లో కూడ ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు. పాలనపరంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తేవాలని డైరెక్టర్ కు కలెక్టర్ సూచించారు.

# మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

## - ఇంచార్జి ఎంపీడీవో హరికృష్ణ యాదవ్

దువ్వూరు, మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025 -26 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) రాయితీ రుణాలకు ఈ నెల 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని దువ్వూరు ఇన్చార్జి ఎంపీడీవో హరికృష్ణ యాదవ్ తెలిపారు. రుణాలు నాలుగు స్లాబ్ లో ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్ మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 1.00 లక్ష వరకుబీ రెండవ స్లాబ్ క్రింద ఎ.సి. ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బ్యాటరీ సర్వీసింగ్ మరియు సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్ సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు వర్కింగ్ క్యాపిటల్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 3.00 లక్షలు వరకుబీ మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం మరియు ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 5.00 లక్షల వరకు మరియు నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు మరియు ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ. 8.00 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుటకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అర్హతలు : 1. మైనారిటీస్ వర్గాలకుచెందిన వారై ఉండాలి. 2. అభ్యర్థి వయస్సు 21 -50 సంవత్సరముల లోపు ఉండాలి. 3. అభ్యర్థి వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ. 1,50,000/- మరియు పట్టణ ప్రాంతాలకు రూ. 2,00,000/- లలోపు ఉండాలి. 4 తెల్ల రేషన్ కార్డు (కుటుంబములో ఒకరికి మాత్రమే), ఆధార్ కార్డు తప్పనిసరి. 5. మొత్తం లక్ష్యంలో 33.3% మహిళలకు కేటాయించబడింది. 6. అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో ఒకటి 7. రవాణ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్దులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచవలెను. మండలంలో ఆసక్తి గల మైనారిటీ అభ్యర్దులు తమ దరఖాస్తులను ఈ నెల 25తేదీ లోపు దరఖాస్తు చేసుకుని, సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎంపీడీవో ఆఫీస్ లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో భద్రతా చర్యలపై సెక్యూరిటీ ఆడిట్



కడప క్రైమ్ - మేజర్ న్యూస్ కడప నగరంలోని జిల్లా కోర్ట్ కాంప్లెక్స్ భవన సముదాయంలో చేపట్ట వలసిన భద్రతా చర్యలపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సూచనల మేరకు శుక్రవారం స్టేట్ ఇంటెలిజెన్స్, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించారు. భవన సముదాయంలో చేపట్ట వలసిన భద్రతా చర్యల గురించి పరిశీలించారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కొత్తగా ఏర్పాటు చేయవలసిన సి.సి కెమెరాల, ఫైర్ సేఫ్టీ, ఇతర భద్రతా చర్యల నిమిత్తం కోర్టు ఆవరణంలో తనిఖీ నిర్వహించారు. కోర్టు భవనం, సిబ్బంది, ప్రజల భద్రతను మరింత మెరుగుపరిచే ముందస్తు లక్ష్యంతో చేపట్టారు. కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి వై.సాయిరామ్, స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ సి.ఐ సుదర్శన్ రెడ్డి, కడప డి.యస్.పి వెంకటేశ్వర్లు, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎస్.వినయ్ కుమార్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు, అగ్నిమాపక అధికారి బసివి రెడ్డి, యస్.ఐ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు బజారును తెరిపించండి

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్ న్యూస్: ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణంలో ఉన్న రైతు బజారును తెరిపించాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు గండి క్షేత్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కోరినట్లు చెప్పారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పారు. పంచాయితీ ఆధ్వర్యంలో ప్రయివేటు స్థలంలో ఉన్న మార్కెట్‌ను తీసివేసి రైతు బజారుకు తరలించాలని జిల్లా సంయుక్త అధికారి అధితిసింగ్ ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే రైతు బజారు తెరిపించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు తెలిపారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## క్రికెట్ మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించిన జిల్లా ఉపాధ్యక్షుడు



పులివెందుల మేజర్ న్యూస్ విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులు గెలుపు ఓటమిలను స్ఫూర్తిగా తీసుకోవాలని కడప జిల్లా ఉపాధ్యక్షులు డివి శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో వైయస్ అభిషేక్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం కడప జిల్లా ఉపాధ్యక్షులు డివి శశికాంత్ రెడ్డి పులివెందుల రాఘవరెడ్డి వర్సెస్ ఎర్రబల్లి అంబేద్కర్ బుల్స్ రెడ్డి టీం క్రికెట్ మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలో సహజమే నాని అన్నారు. విన్నర్స్ కు 55000, రన్నర్స్ 25000, మూడో బహుమతి 10000 నాలుగో బహుమతి 5000 ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.

# గండి ఆలయ పుణః నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

## రెండు మాసాల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచన



చక్రాయపేట మేజర్ న్యూస్: గండి క్షేత్రంలో జరుగుతున్న ఆలయ పునః నిర్మాణ పనులను రెండు మాసాలలో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. అంతకు ముందు ఆయన ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు కేసరి స్వామి, రాజ స్వామిలు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ఆయనకు తీర్ధ ప్రసాదాలు అందిం చారు. అనంతరం నూతన ఆలయ పనులను పరిశీలించారు 70% మేరా పనులు పూర్తయ్యాయని మిగిలిన 30% పనులను రెండు మాసాలలో పూర్తిచేసి ఆలయం పుణ: ప్రారంభం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈవో వెంకటసుబ్బయ్యకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, మా రెడ్డి జోగిరెడ్డి గండి ఆలయ చైర్మన్ కావాలి కృష్ణ తేజ, మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, చక్రాయపేట ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, గాలి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సువాసిని పూజ శుభప్రదం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:

సువాసిని పూజ శుభప్రదమని శ్రీశక్తి పీఠం పీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి పూజ్య మాతా రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. శుక్రవారం స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరిదేవి దేవస్థానం (అమ్మవారిశాలలో) సిద్దేశ్వరానంద భారతి స్వామీజీ ఆశీస్సులతో శ్రీ శక్తిపీఠం పీఠాధిస్వరి మంత్ర మహేశ్వరి పూజ్య మాత రమ్యా నంద భారతి స్వామిని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి దేవి మహొత్సవాలలో భాగంగా మొదటి రోజు మాతాజీ ఆధ్వర్యంలో 102 మంది ఆర్యవైశ్య సువాసినులచే సువాసినీ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ సువాసిని పూజ ఫలితంగా కుటుంబంలో ఐశ్వర్యం, ఆరోగ్యం, అఖండ సౌభాగ్యం లభిస్తాయని రమ్యానంద భారతి స్వామిని తెలిపారు. అదే విధంగా సాయంత్రం వారాహీ అమ్మవారి గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమ ఏర్పాట్లను ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామమోహన్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, ట్రెజరర్ మిట్టా శంకర్ బాబు, మరియు కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



# నేడు ప్రపంచ టెలి కమ్యూనికేషన్, సమాచార సొసైటీ దినోత్సవం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రపంచ దూరప్రసార, సమాచార సొసైటీ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 17న నిర్వహించబడుతుంది. సాంకేతికత (టెక్నాలజీ) ద్వారా వచ్చే అవకాశాలపై అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.


**చరిత్ర**

దూరప్రసార దినోత్సం మొదటి సారిగా మే 17, 1968లో ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవం జరుపుకున్నారు. మే 17న అంతర్జాతీయ టెలిగ్రాఫ్ యూనియన్ స్థాపించారు. అలాగే మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ పై 1865 మే 17న పారిస్‌లో సంతకం చేశారు. అందువల్ల మే 17ను ప్రపంచ టెలికమ్యూనికేషన్ దినోత్సవంగా ప్రకటించారు. సమాచార సొసైటీ దినోత్సవం: 2005లో ట్యూనిస్‌లోని ఇన్ఫర్మేషన్ సొసైటీపై ప్రపంచ శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ సమాచార సొసైటీ దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య తీర్మానం ద్వారా ప్రకటించబడింది. 2006, నవంబరులో టర్కీలోని అంటాల్యాలో జరిగిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ప్లీనిపోటెన్షియరీ కాన్ఫరెన్స్ లో ఈ రెండింటిని కలిపి ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ దూరప్రసార, సమాచార సొసైటీ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రకటించబడింది.

**లక్ష్యాలు**

సుదూర ప్రాంతాల మధ్య దూరాన్ని తగ్గంచేలా కమ్యూనికేషన్‌ని వ్యాప్తి చేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. మన జీవితంలో కమ్యూనికేషన్ ఎంత కీలకమైనదో అవగాహన పెంచడం, ఈ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచడం వంటివి ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యాలు.

# ప్రతి విద్యార్థి చిత్రకళ హస్తకళలపై నైపుణ్యం సాధించాలి



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని మారుమూల ప్రాంతాలలో ఉన్న చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు చిత్రకళ హస్తకళలపై నైపుణ్యాన్ని సాధించాలని తెలంగాణ రాష్ట్ర కేంద్రీయ విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ ప్రొఫెసర్ గొల్లపల్లి జయన్న అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాదు నుండి బద్వేలు తన స్వగృహానికి వచ్చి 25వ వివాహ వేడుకలను పూర్తి చేసుకొని తదనంతరం కలసపాడు లో కొత్తపల్లి సామెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్యాంపును దర్శించారు. ఈ సందర్భంగా విచ్చేసిన దంపతులకు విద్యార్థినీ విద్యార్థులు మరియు విచారణ గురువులు ఆయనకు ఘన స్వాగతం చేశారు. అనంతరం లలిత కళాభిరామ పించం ప్రెసిడెంట్ గొల్లపల్లి జయన్న ఆయన మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు కార్యసాధకులు కొంతమంది మాత్రమే ఏర్పాటు చేస్తారని అందులో ఈ చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు స్పోకన్ ఇంగ్లీష్ మక్కువ కల్పించడం చాలా మెచ్చుకోదగిన విషయమన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ పైనే కాకుండా అధ్యాపకులు విద్యార్థులలో ఉన్న సుగుణాలను, బయటికి తీసి హస్తకళ ,శిల్ప కలల పైన అవగాహన కల్పించే విధంగా మూడు రోజులు క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. తద్వారా విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెరిగి భావి తరాల వారికి ఈ కలలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అందుకే జన్మనిచ్చిన తమ తల్లిదండ్రుల పేరు మీద వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మంజులారాణి లలిత కళాభరామ పించం, ప్రధాన కార్యదర్శి ప్రోత్సాహంతో కలసపాడులో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లలిత కళావిరామాపించం వైస్ ప్రెసిడెంట్ గురయ్య, కార్యకర్త ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చెన్నూరులో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర"


**చెన్నూరు మేజర్‌న్యూస్:** నేడు చెన్నూరులోని పంచాయతీ కార్యాలయ ఆవరణంలో 3వ శనివారం సందర్బంగా "స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా " బీట్ ద హీట్ " అనే థీమ్ తో వేసవిలో ఎండ వేడిమిని తట్టు కోవడానికి తీసుకువాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లు గురించి ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా కలెక్టర్ సి.శ్రీధర్,జడ్పీ సీఈవో శ్రీమతి ఓబులమ్మ,డీపీఓ రాజ్య లక్ష్మి,కమలాపురం శాసన సభ్యులు పి.కృష్ణ చైతన్య రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు చెన్నూరు పంచాయతీ నందు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని. గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి చెన్నూరు బస్టాండ్ వరకు "బీట్ ద హీట్ "కార్యక్రమం పైన ర్యాలీ నిర్వహించబడునని. అలాగే చెన్నూరు బస్టాండ్ వద్ద మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చెపించడం జరుగుతుందన్నారు. అనంతరం చెన్నూరు బస్టాండ్ వద్ద ఉన్న చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# కాలువల్లో పేరుకుపోయిన డెక్క



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కేసి కాలువ,శివాలపల్లి నుంచి ఓబుళంపల్లి వరకు ఉన్న ఉప కాలువలో గుర్రపు డెక్క, వ్యర్థాలు పేరుకుపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంకో రెండు నెలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభంకానుండడంతో రైతులు పొలాలు సిద్ధంచేస్తున్నారు. అయితే గతంలో ఏప్రిల్‌లో కాలువల్లో పూడిక,డెక్క తొలగించేందుకు జలవనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకునేవారు. ఈ ఏడాది మే రెండోవారం పూర్తవుతున్నా డెక్క తొలగింపుపై అధికారులు ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చెన్నూరు,రామనపల్లి,ఓబుళంపల్లి ముండ్లపల్లి తదితర గ్రామాల్లోని శివారు ఆయకట్టుకు ఖరీఫ్‌లో సైతం సక్రమంగా నీరందడంలేదు. దీంతో రైతులే ఏటా శ్రమదానం చేసి కాలువల్లోని గుర్రపుడెక్కను తొలగించి పొలాలకు కొంతమేర సాగునీరందేలా చర్యలు తీసుకుంటున్నారు. గుర్రంపాడు, ఓబుళంపల్లి, ముండ్లపల్లి తదితర ప్రాంతాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి ఆదుకుంటామని నాయకులు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఖరీఫ్‌కు గుర్రంపాడు, ముండ్లపల్లి తదితర శివారు ప్రాంతాల్లో భూములకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. అంతేకాకుండా కాలువలో చెత్త చెదారం వేయకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్రపు డెక్కకు చెత్త అడ్డుపడడంతో నీరు పారడం కష్టంగా మారుతుందని ప్రధానంగా కాలువలో చెత్త, వ్యర్థాలు వేయకుండా చూస్తే సగం సమస్య పరిష్కారం అవుతుందని రైతులు అంటున్నారు.

# ఊరుటూరు నలసాలమ్మా ప్రతిష్ఠ మహెూత్సవాలకు సాయినాథ్ శర్మ దంపతులకు ఆహ్వానం



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం నియోజకవర్గంలోనీ వీరపనాయని పల్లె మండలం ఊరుటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవత నలసాలమ్మా, పోతురాజు, నాగ దేవత ప్రతిష్ఠ మహెూత్సవానికి తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైసిపి రాష్ట్ర నాయకుడు కమలాపురం నియోజకవర్గం ప్రజాభిమాననేత కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ ఆయన సతీమణి మాజీ సర్పంచ్ కాశీభట్ల ప్రశాంతిలను గ్రామంలోని తిరుమల రెడ్డి వర్గం తరపున ఆయన వర్గీయలు శివారెడ్డి,వెంకటేష్ శుక్రవారం సాయంత్రం ఆహ్వానించారు. ఈనెల 16వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ప్రతిష్ట మహెూత్సవాలలో పాల్గొనాలని వారు ఆహ్వానించారు. తమ మీద అభిమానంతో ఆత్మీయతతో ప్రతిష్ట మహెూత్సవాలకు ఆహ్వానించినందుకు దంపతులు ఉరుటూరు గ్రామ నాయకులు కమలాపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తిరుమలరెడ్డికి ఆయన అనుచరులకు కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా ప్రతిష్ట మహెూత్సవానికి విచ్చేస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కుప్పూరి వారి పల్లె నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో జరిమానా జైలు శిక్ష



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలో ఇటీవల డ్రంక్ అండ్ డ్రైవ్ (మద్యం సేవించి వాహనం నడుపుతున్న వ్యక్తి) సరైన ఫలితాలు లేకుండా వాహనాలను నడిపుతూ పట్టుబడినవారిని ఐదు మందిని అరెస్టు చేసి కోర్టుకు పంపగా శుక్రవారం బద్వేలు స్పెషల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష జరిమానా విధించారని కలసపాడు ఎస్ఐ తిమోతి తెలిపారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో గోపవరం పల్లెకు చెందినపుల్లారెడ్డి పల్లెకు చెందిన ఎద్దుల అశోక్ పందరిబోయిన రాజాకృష్ణ , ఏడు రోజులు జైలు శిక్ష, చెన్నారెడ్డిపల్లెకు చెందిన గుడిమే మధు కు మూడు రోజులు జైలు శిక్ష విధించారు అన్నారు ఒకరికి 2 వేలు, మరొకరికి 3 వేలు జరిమానా విధించామని ఎస్సై తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ .ఐ.వి. ఆరోగ్య అవగాహన కార్యక్రమం



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పరిధిలోని దర్గా గ్రామ సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో కే .జయశంకర్ కళాజాత బృందం ,ఆధునిక కళాజాత వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి ఎయిడ్స్ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు . హెచ్.ఐ.వి నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది సురక్షితం కాని లైంగిక సంబంధాలు కలుషిత రక్తాలు , హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు సురక్షితం కానటువంటి బ్లేడ్లు సిరంజీలు ద్వారా సోకే అవకాశం ఉంది. ఇక ఏ రకంగానూ హెచ్ఐవి ఒకరి నుంచి ఒకరికి సోకదు. అన్ని ప్రభుత్వాసుపత్రుల నందు ఉచిత పరీక్షలు మరియు హెచ్ఐవి పైన అవగాహన కల్పించబడును ఏఆర్టి మందులు ఐసిటిసి సెంటర్లు ద్వారా అవగాహన కల్పిస్తూ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు కూడా అందించడం జరుగుతుంది అలాగే హెచ్ఐవి పైన అనుమానం కలిగిన వ్యక్తుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1 0 9 7 నంబర్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇది అన్ని భాషల్లో పని చేస్తుంది 24 గంటల్లో పనిచేస్తుంది. మరియు ఎటువంటి ఖర్చు లేదు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు భారత ప్రభుత్వము హెచ్ఐవి యాక్ట్ చట్టం 2017 ను ప్రవేశపెట్టారు. దీని ద్వారా హెచ్ఐవి బాధితులకు రక్షణ కల్పించినట్లుగా వారు కూడా సమాజంలో అందరి మాదిరిగానే జీవించే విధంగా ఈ చట్టం రక్షణ కవచం లాగా ఉపయోగించబడుతుంది కళాజాత బృందం అవగాహన పాటల ద్వారా, నాటికల ద్వారా ,ఇంద్రజాల మహేంద్రజాలం ద్వారా ఆకట్టుకోవడం అయినది .ఈ కార్యక్రమంలో కమలాపురం ప్రభుత్వఆసుపత్రి వైద్యాదికారి డాక్టర్ తాజుద్దిన్ కమలాపురం ఐసీటీసీ కౌన్సిలర్ రాజశేఖరరెడ్డి చైల్డ్ ఫండ్ ఇండియా బెబి కార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# భూసార పరీక్ష రైతన్నకు రక్ష


**రైతులకు త్వరలో భూసార పరీక్షా ఫలితాలు - మట్టి స్వభావం తెలుసుకునేందుకు రైతులకు మంచి తరుణం**

**ఆశించిన అధిక దిగుబడుల సాధించుకునేందుకు అవకాశం - రైతులకు ఎంతో ఉపయోగమంటున్న వ్యవసాయ అధికారులు**

**అట్లూరు, మేజర్‌న్యూస్:** రైతులు తమ పొలంలో అధిక దిగుబడినీ పొందాలన్నా రసాయన ఎరువులు వాడకం తగ్గించాలన్నా రైతులు ముందుగా భూసార పరీక్షలు చేయించాలన్నారు మట్టి స్వభావం తెలుసుకోవాలనీ భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలి ఎలాంటి ఎరువులు వేయాలి ఎంత మోతాదులో వాడాలో ప్రతి ఒక్క రైతు కూడా తెలుసుకోవాలని భూసార పరీక్ష ఫలితాలకు అనుగుణంగా వాడితే రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా ఆశించిన దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు ప్రతి ఒక్క రైతు కూడా భూసార పరీక్షలను తప్పకుండా చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు బద్వేల్ వ్యవసాయ డివిజన్ అధికారి ఎం నాగరాజ, అట్లూరు మండల వ్యవసాయ అధికారి జి రామకృష్ణయ్య లు రైతులకు గ్రామ సభల ద్వారా తెలుపుతున్నారు అట్లూరు మండలంలో 376అట్లూరు మండలంలో 376 మట్టి నమూనాలను నిర్దేశించగా 100% లక్ష్యాన్ని పూర్తి చేసి భూసార పరీక్షా కేంద్రం ఊటుకూరుకు పంపించడం జరిగిందని తెలిపారు అనంతరం మండలంలోని అట్లూరు రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం లోపు భూసార పరీక్ష ఫలితాలు సాయిల్ హెల్త్ కార్డ్స్ ద్వారా సదరు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది తెలిపారు భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వాడకం ఏ విధంగా చేపట్టాలనో ఎరువుల వాడగానే ఎంత మోతాదులో చేయాలి అనేది పెట్టుబడిని కూడా తగ్గించుకోవచ్చునన్నారు అనంతరం ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపునకు మండలంలోని వేమలూరు, ముత్తుకూరు గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి రైతులకు సలహాలు సూచనలు చేశారు హాజరు ఖాళీ భూముల్లో ఉద్యాన పంటలుగా వ్యవసాయ పంటలు చేపడితే లాభదాయకం అని, ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన పంటలు సాగు కు ఉన్న ప్రోత్సాహాలను రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ డివిజన్ అధికారి ఎం నాగరాజు, అట్లూరు మండల వ్యవసాయ అధికారి జి రామకృష్ణయ్య, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, పంచాయితీ కార్యదర్శి ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు , రైతులు పాల్గొన్నారు.



## డిసిసిబి చైర్మన్ ను కలిసి అభినందించిన డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ సునీత



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి నూతనంగా డిసిసిబి చైర్మన్ అయిన సందర్భంగా ఆయన వియ్యంకులు డాక్టర్ రాఘవరెడ్డి,డాక్టర్ సునీతలు సూర్యనారాయణ రెడ్డి శుక్రవారం పులివెందులకు విచ్చేసిన సందర్భంగా వారి స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించి ఆయనకు అభినందనలు తెలియజేశారు భవిష్యత్తులో ఇంకా మంచి పదవులను చేపట్టి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

## పోలేరమ్మ జాతర ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..!

**అవాంఛనీయ సంఘటనలకు తావీవ్వరాదు**

**బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణం., రూరల్ ఎస్సై శ్రీకాంత్**



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలం గొడుగునూరు గ్రామం నందు ఈ నెల 18వ తేదీ జరగబోయే పోలేరమ్మ జాతరను గ్రామస్తులు కలిసిమెలసి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని రూరల్ సీఐ నాగభూషణం తెలిపారు. సందర్భంగా గ్రామంలోని ప్రజలను సమావేశపరిచిబద్వేల్ రూరల్ సిఐ నాగభూషణ్ మరియు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ శుక్రవారంగొడుగునూరు గ్రామాన్ని సందర్శించి జాతక ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఉత్సవాల సందర్భంగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలంతా విభేదాలన్నీ పక్కనపెట్టి కలిసికట్టుగా జాతర జరుపుకోవాలని, శాంతి భద్రతల సమస్యలు రాకుండాప్రతి ఒక్కరూ బాధ్య తగా తీసుకొని సహకరించాలని గ్రామ పెద్దలకు మరియు ప్రజలకు సూచనలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న, సన్న కారు రైతులకు ఉచిత పండ్ల తోటల పెంపకం

**ఎంపిడిఓ జ్యోతి**




కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని పొడదుర్తి, నేటపల్లి గ్రామాలలో ఎ గ్రామ సభ నిర్వహించి,. హార్టికల్చర్ లో భాగంగా 22 రకాల పండ్ల తోటల పెంపకానికి చిన్న, సన్నకారు రైతులను గురించి గ్రామ సభ నిర్వహించి అవగాహన కల్పించడము జరిగినది . అందులో భాగంగా ఉపాధి హామీ పథకము ద్వారా సుమారు 22 రకాల పండ్ల తోటలను పూర్తి ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది, మామిడి, చీని, సన్న నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోట, కొబ్బరి, నేరేడు, చింత, సీతాఫలం, దానిమ్మ, అంజూర, డ్రాగన్ ఫ్రూట్, జాఫ్రా, అవకాడో, సిల్వర్ ఓక్, పనస, ఆయిల్ ఫామ్, కోకో, రబ్బర్ ప్లాంటేషన్, ఆపిల్ బేర్ మరియు జీడి మామిడి రకాల మొక్కలను అందజేయడము జరుగుతుందని కావున కమలాపురం మండలములో ఉన్న ఆసక్తి గల చిన్న, సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా ల్సిందిగా ఎంపీడీవో జ్యోతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పొడదుర్తి గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, ఏపీవో పార్థసారథి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వికాస్, టెక్నికల్ అసిస్టెంట్ నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల

**నాలుగు నల్ల లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి**

**సిపిఎం డిమాండ్**



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఈనెల 20వ తేదీ దేశవ్యాప్తంగా నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, కనీస వేతనాలు 26వేలు కల్పించాలని పోరుమామిళ్లలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భైరవ ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారులు కోసం బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారన్నారు. కనీస వేతనం 26,000 కల్పించాలని ప్రభుత్వ సంస్థల ప్రవేటీకరణ స్కీములలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తింపు ఉంచాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తదితర కోరికలపై మే 20వ తేదీ సమ్మె చేయాలని కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయని ఆయన అన్నారు. ఈ సమ్మెలో కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను దేశవ్యాప్తంగా జయప్రదం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా సరళీకరణ విధానాల వ్యతిరేకంగా జరిగిన 22 సమ్మెలకు ఈ సమ్మెకు చాలా వ్యత్యాసంగా ఉందని వారన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు రైతులు స్కీమ్ వర్కర్లు ఉద్యోగులు చిన్న ఉద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున ఈనెల 20వ తేదీ జరిగే ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం నుంచి రఫాయిల్ రవి ఓబులమ్మ నరసింహ, ఆటో యూనియన్ రమణి వాయిద్య కళాకారులు నుంచి సాయి డ్రైవర్ సంఘం నుంచి జమాల్, రవి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**ఎస్.పి.కె.ఎం. ఐ.ఐ.హెచ్.టి., ఓఎస్డీ ఎస్.గిరిధర్ రావు**

**కడప, మేజర్‌న్యూస్ :** ఎస్.పి.కె.ఎం. ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 2025-2026 విద్యా సంవత్సరానికి హ్యాండ్లూమ్ మరియు టెక్స్‌టైల్ టెక్నాలజీలో 1వ సంవత్సరం (3) సంవత్సరాల డిప్లొమా కోర్సు మరియు డైరెక్ట్ 2వ సంవత్సరం (లాటరల్ ఎంట్రీ)లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరడం జరుగుతోందని ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి ఓ.ఎస్. డి., ఎస్.గిరిధర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వెంకటగిరిలో గల %ప్రాఖవీ% ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ నందు 53 సీట్లకు, తమిళనాడులోని సేలం నందు 12 సీట్లకు, కర్నాటకలోని గడగ్ నందు 4 సీట్లకు 3 సంవత్సరముల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ టెక్నాలజి డిప్లొమ కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవని అన్నారు.విద్యార్హతలు : 10వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను.లివయస్సు : జూలై నెల 1వ తేది నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి 23 సంవత్సరములు మధ్య ఉండవలెను. షె.కు/షె.తె. వారికి 25 సంవత్సరముల వరకు. లేటరల్ ఎంట్రీ: మూడు సంవత్సరాల డి.హెచ్.టి.టి కోర్సు నందు, ఇంటర్మీడియట్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ (టెక్స్టైల్స్), (2 సంవత్సరములు) కోర్సులందు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా, రెండవ సంవత్సరము నందు ప్రవేశముల కొరకై దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.దరఖాస్తులు మరియు ప్రవేశాలు - ప్రతి సంవత్సరం మే/జూన్ మాసములలో ఇతర వివరాలు మరియు దరఖాస్తు పొందుటకు www.iihtvgr.com వెబ్సైట్ చూడగలరు.ఉచిత శిక్షణ : అప్పరెల్, గార్మెంట్ మేకింగ్ టెక్నాలజిఆఖరు తేదీ:- 01-06-2025.ఇతర వివరాల కోసం ఫోన్ నెం. 08625-295003, సెల్ నెం. 9399936872, 9866169908, 9010243054 సంప్రదించగలరని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.